RNI NO TGTEL/25/A3369

సమస్త ప్రక్షాళనం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 196 ఎడిటర్ : జె. భాస్కర్, శనివారం14-11-2026 పేజీలు : 04 వెల : 2/-

సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ తూట్లు..

కేసీఆర్ పథకాలు బంద్!

- రాష్ట్ర ప్రగతికి బాటలువేసిన స్కీములూ రద్దు
- పథకాల నిలిపివేతతో నష్టపోనున్న ప్రజలు
- అంతర్జాతీయ ప్రశంసలు దక్కిన పథకాలకూ మంగళం
- కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, సీఎం బ్రేక్‌ఫాస్ట్ అన్నీ బంద్
- దళితబంధు, బీసీలకు లక్ష, విదేశీ విద్యానిధి మాయం
- పల్లెప్రగతి, పట్టణప్రగతి, సాగునీటి ప్రాజెక్టులకూ అదే గతి
- కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలన్న ఆలోచనే కారణమా?

సమస్త ప్రక్షాళనం-తెలంగాణ : సామాజిక మార్పు' అనే ఉదాత్త ఆశయం కేవలం నినాదాలకే పరిమితం కావొద్దనే సంకల్పంతో గతంలో కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. బిడ్డ గర్భంలో ఉన్నప్పటి నుంచి చివరి అంకం వరకు ఏయే దశల్లో, ఏయే అవసరాలు ఉంటాయో గుర్తించి అమలు చేసిన ఘనత, సమాజంలోని అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేసీఆర్ సర్కార్‌దే.





ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లుగా తీర్చిదిద్దిన పథకాలను కాంగ్రెస్ సర్కార్ ఒక్కొక్కటిగా రద్దు చేస్తున్నది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన పథకాలకు సైతం మంగళం పాడుతున్నది. తెలంగాణ బిడ్డలకు కొండంత అండగా నిలిచిన అనేక ప్రజాప్రయోజన పథకాలపై ప్రభుత్వం నిర్లిప్తతను ప్రదర్శిస్తున్నది. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేయాలన్న ప్రతీకారేచ్ఛతో రేవంత్ సర్కార్ తీసుకుంటున్న చర్యలు.. పథకాల లబ్ధిదారులకు శాపంగా మారుతున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. సామాజిక మార్పు' అనే ఉదాత్త ఆశయం కేవలం నినాదాలకే పరిమితం కావొద్దనే సంకల్పంతో గతంలో కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది.

బిడ్డ గర్భం లో ఉన్నప్పటి నుంచి చివరి అంకం వరకు ఏయే దశల్లో, ఏయే అవసరాలు ఉంటాయో గుర్తించి అమలు చేసిన ఘనత, సమాజంలోని అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేసీఆర్ సర్కార్‌దే.

అయితే, రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందులో కొన్ని పథకాలను నిర్దాక్షిణ్యంగా అటకెక్కించగా, మరికొన్నింటిని నిధు లు విడుదల చేయకుండా పక్కనపెట్టింది. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఆయా పథకాలకు బ్రేకులు వేసింది. ఫలితంగా లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

– బీసీలకు లక్ష

బీసీల్లోని కుల వృత్తులవారు కాలానికి తగ్గట్టుగా నైపుణ్య శిక్షణ పెంచుకొని, అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేసుకొని ఆదాయాన్ని పెంచుకోవాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం బీసీబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. నాయీ బ్రాహ్మణులు, కుమ్మరి, విశ్వబ్రాహ్మణులు.. ఇలా కులవృత్తులపై ఆధారపడి జీవించేవారికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. దరఖాస్తులు స్వీకరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల దరఖాస్తులొచ్చాయి.

అధికారులు వీటిని పరిశీలించి 4.16 లక్షల మంది అర్హులని తేల్చారు. ఇందులో సుమారు 40 వేల మందికి చెక్కులు అందజేశారు. మిగతా 3.76 లక్షల మందికి దశలవారీగా ఇవ్వాల్సి ఉన్నది. అయితే, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ పథకాన్ని పక్కనపెట్టింది. బీసీబంధు కింద చెక్కులు తీసుకున్నవారు ఆ డబ్బుతో ఏం చేశారో లెక్క చెప్పాలంటూ విజిలెన్స్ విచారణ మొదలు పెట్టినట్టు ఆరోపణలున్నాయి.

– విదేశీ విద్యాసాయానికి అడ్డంకులు

పేద వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకోవాలనే కలలను సాకారం చేసుకొనేందుకు కేసీఆర్ ప్రభుత్వం విదేశీ విద్యానిధి పథకాలను అమలు చేసింది. బీసీల కోసం పూలే పేరుతో, ఎస్సీ, ఎస్టీల కోసం అంబేద్కర్ పేరుతో ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు అందించింది.

పేద బ్రాహ్మణులకు కూడా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ద్వారా ఈ పథకాన్ని అమలుచేసింది. విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి, వారి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకోవాలని, తద్వారా వారి కుటుంబాలు బాగుపడాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేసింది. ఇప్పటివరకు దాదాపు మూడు వేల మందికి ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు అందించింది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి నిధులు ఇవ్వకుండా ఆపేసిందని ఆరోపణలొస్తున్నాయి.

కొత్త స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయకపోగా, పాత వాటికి నిధుల కేటాయింపు నిలిచిపోయినట్టు చెప్తున్నారు. దీంతో చదువు మధ్య లో ఆపేసే పరిస్థితి తలెత్తుతున్నది.

– నీటిపారుదల శాఖ

కనీవినీ ఎరుగని భారీ ప్రాజెక్టులతో రాష్ట్ర నీటిపారుదల రంగ ముఖచిత్రాన్ని మార్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. కాంగ్రెస్ పార్టీ సాగునీటి రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు మాట మార్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్‌పై చేస్తున్న రాజకీయం, తద్వారా అన్నదాతలు ఎదుర్కొంటున్న కష్టాలు అందరికీ తెలిసిందే. మరోవైపు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల టెండర్లను రద్దు చేసింది. సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టు నిర్మాణ పనులు ఆపేసింది. సమీక్షల పేరుతో ఇతర ప్రాజెక్టుల పనులు సైతం పురోగతి లేకుండా నిలిచిపోయాయి.

– పల్లెప్రగతి.. పట్టణప్రగతి

గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం పల్లెప్రగతి, పట్టణప్రగతి కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. బడ్జెట్ కేటాయింపులు చేసి, సమగ్ర కార్యాచరణతో పనులు చేపట్టింది.

ఫలితంగా పల్లెల్లో, పట్టణాల్లో మౌలిక వసతులు సమకూరాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు గణనీయంగా తగ్గాయి. ప్రజల ఆరోగ్యం మెరుగుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్నీ పక్కనపెట్టింది.

– టీఎస్ ఐపాస్

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలకు అనుమతులను సులభతరం చేస్తూ గత ప్రభుత్వం టీఎస్ ఐపాస్‌ను ప్రవేశపెట్టింది. ఈ సింగిల్ విండో అనుమతుల విధానం దేశ పారిశ్రామిక రంగంలోనే వినూత్న ప్రయత్నంగా ప్రశంసలు అందుకున్నది. సులభంగా అనుమతులు వస్తుండటంతో వేలాది కంపెనీలు తెలంగాణ బాట పట్టాయి. అనేక రాష్ట్రాలు టీఎస్ఐపాస్‌ను అధ్యయనం చేసి అమలు చేశాయి. అయితే గత నాలుగు నెలలుగా టీఎస్ఐపాస్ నుంచి అనుమతులు ఆపేసినట్టు పారిశ్రామికవర్గాలు చెప్తున్నాయి.

– దళితబంధు

తరతరాలుగా అణచివేతకు గురవుతున్న దళితుల జీవితాలను బాగు చేయాలన్న సంకల్పంతో కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని అమలుచేసింది.

ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున సాయం అందించి, వారు తమకు నచ్చిన, నైపుణ్యం ఉన్న రంగంలో వ్యాపారులుగా ఎదిగేందు కు చేయూత అందించింది. ఈ క్రమంలో 40 వేల కుటుంబా లకు దళితబంధును మంజూరు చేసింది. మరో 1.30 లక్షల మందికి ప్రొసీడింగ్స్ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల హామీల్లో భాగంగా దళితబంధును రూ.12 లక్షలకు పెంచి అమలు చేస్తామని ప్రకటించింది. కానీ, ఇప్పటివరకు కనీసం కార్యాచరణ ప్రకటించలేదు. పైగా గతంలో ప్రొసీడింగ్స్ ఇచ్చిన యూనిట్లకు నిధులను కేటాయించడం లేదు.


– గొర్రెల పంపిణీ

యాదవ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడంతోపాటు మాంసం ఉత్పత్తిని పెంచాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టింది. ఒక్కో యూనిట్‌కు 21 గొర్రెలు చొప్పున అందజేసింది. అసెంబ్లీ ఎన్నికల నాటికి.. మొదటి, రెండు విడతల్లో కలిపి 4.2 లక్షల యూనిట్లు పంపిణీ చేసింది. ఈ పథకం కింద ప్రభుత్వం రూ.5 వేల కోట్ల వరకు ఖర్చు చేసింది. వీటి ద్వారా రాష్ట్రంలో సుమారు కోటిన్నర గొర్రెపిల్లల ఉత్పత్తి జరిగిందని అంచనా.













రెండో విడత కింద ఇంకా గొర్రెల పంపిణీ జరగాల్సి ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని కొనసాగించకుండా మీనమేషాలు లెక్కిస్తున్నది. డబ్బులు కట్టిన యాదవ కుటుంబాలు గొర్రెల కోసం ఎదురు చూస్తున్నాయి.

– సీఎం బ్రేక్‌ఫాస్ట్

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉదయం పూట ఆకలి తీర్చేందుకు సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకానికి కేసీఆర్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని 27,147 పాఠశాలల్లో, దాదాపు 23 లక్షల విద్యార్థులకు లబ్ధి చేకూర్చేలా ఈ పథకానికి కేసీఆర్ సర్కారు రూపకల్పన చేసింది. ఇందుకోసం రూ.672 కోట్లు కేటాయించింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా పక్కన పెట్టేసింది.

– న్యూట్రిషన్ కిట్

గర్భిణుల్లో పోషకాహార లోపం ఉండొద్దనే ఆలోచనతో 2022 డిసెంబర్‌లో కేసీఆర్ ప్రభుత్వం 'కేసీఆర్ న్యూట్రిషన్ కిట్' పథకాన్ని ప్రారంభించింది. మొదట తొమ్మిది జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించింది. పోషకాహార లోపం తగ్గడం, శిశు మరణాలు తగ్గడం వంటి మంచి ఫలితాలు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా పథకాన్ని అమలుచేయాలని నిర్ణయించింది. సుమారు 6.84 లక్షల మంది గర్భిణులకు కిట్లు అందించాలని అప్పటి ప్రభుత్వం సంకల్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని పక్కనపెట్టేసింది. కిట్ల కొనుగోలును ఆపేసింది. కనీసం తమకు పెండింగ్ బిల్లులు కూడా ఇవ్వడం లేదని కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు.

– మిషన్ భగీరథ

మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా రాష్ట్రానికి అనేక చారిత్రక, సామాజిక

మరియు ఆరోగ్యపరమైన ప్రయోజనాలు కలిగాయి:

- ఇంటింటికీ సురక్షిత తాగునీరు: గోదావరి మరియు కృష్ణా నది జలాలను శుద్ధి చేసి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 24,000 గ్రామీణ ఆవాసాలు మరియు పట్టణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి నల్లా ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది.
- ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం: ముఖ్యంగా నల్గొండ వంటి జిల్లాల్లో దశాబ్దాలుగా ప్రజలను వేధించిన తీవ్రమైన ఫ్లోరైడ్ సమస్య మరియు దాని వల్ల వచ్చే ఫ్లోరోసిస్ వ్యాధులు పూర్తిగా నియంత్రణలోకి వచ్చాయి.
- మహిళల కష్టాల ఉపశమనం: గ్రామాల్లో మైళ్ల దూరం వెళ్లి బిందెలతో నీరు తెచ్చే దుస్థితి తొలగిపోవడంతో, ముఖ్యంగా గ్రామీణ మహిళలకు నీటి కష్టాలు తప్పాయి.
- ఆరోగ్య ప్రమాణాల మెరుగుదల: కలుషిత నీటి వల్ల ప్రబలే డయేరియా వంటి జలాశయ వ్యాధులు తగ్గి, ప్రజల సగటు ఆరోగ్యం మెరుగుపడింది.
- భూగర్భ జలాల పరిరక్షణ: ప్రజలు వ్యక్తిగత బోరుబావులు మరియు భూగర్భ జలాలపై ఆధారపడటం తగ్గడంతో, భూగర్భ జల వనరులపై ఒత్తిడి తగ్గింది.
- జాతీయ స్థాయిలో గుర్తింపు: ఇంటింటికీ పైపుల ద్వారా తాగునీరు అందిస్తున్న ఆదర్శవంతమైన ప్రాజెక్ట్‌గా మిషన్ భగీరథ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం మీ మిషన్ భగీరథ మిషన్ ఆగిపోయి. ఇంటింటికి మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ ద్వారా నీరు వస్తుంది.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మిషన్ భగీరథ పథకాన్ని పాతాలోనికి తొక్కేసింది. నీళ్లు సరిగా రాక మళ్ళీ 20 ఏళ్లు వెనక్కి వెళ్ళిపోయింది. నీళ్లు లేక మళ్ళీ మహిళలు బిందెలతో రోడ్లెక్కుతున్నారు. మళ్ళీ గ్రామాలలో నగరాలలో ట్యాంకర్లు దర్శనమిస్తున్నాయి.

– మిషన్ కాకతీయ

మిషన్ కాకతీయ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అభివృద్ధి మిషన్ కాకతీయ (మన ఊరు – మన చెరువు) పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరిగి, గ్రామీణ వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో విప్లవాత్మక అభివృద్ధి జరిగింది. 2015లో ప్రారంభమైన ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది గొలుసుకట్టు చెరువులలో పూడికతీత, కట్టల బలోపేతం మరియు తూముల మరమ్మతులు చేపట్టడం ద్వారా కరువు పీడిత ప్రాంతాలు సస్యశ్యామలమయ్యాయి.

ప్రధాన అభివృద్ధి ఫలితాలు

- నీటి నిల్వ మరియు భూగర్భ జలాల పెరుగుదల. చెరువులలో పేరుకుపోయిన పూడికను తొలగించడం వల్ల వర్షపు నీటి నిల్వ సామర్థ్యం భారీగా పెరిగింది. దీని ఫలితంగా గ్రామాలలో భూగర్భ జలాల మట్టం పెరిగి బోరుబావులలో నీటి లభ్యత మెరుగుపడింది.
- సాగునీటి స్థిరీకరణ మరియు దిగుబడులు. నాబార్డ్ అనుబంధ సంస్థ చీూదీజూచీ అధ్యయనం ప్రకారం, చెరువుల పునరుద్ధరణతో సుమారు 11.61 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు స్థిరీకరించబడింది. రెండు పంటలకు సాగునీటి భరోసా లభించడంతో వరి, పత్తి వంటి పంటల దిగుబడులు గణనీయంగా పెరిగాయి.
- రైతుల ఆదాయ వృద్ధి మరియు ఖర్చుల తగ్గింపు. ఆయకట్టు ప్రాంతాలలో రైతుల గృహ వ్యవసాయ ఆదాయం సుమారు 78.5% మేర పెరిగింది.

అంతేకాకుండా, చెరువుల నుండి తీసిన సారవంతమైన పూడిక మట్టిని పొలాలకు తరలించడం వల్ల రసాయన ఎరువుల వినియోగం 35% నుండి 50% వరకు తగ్గి రైతులకు పెట్టుబడి ఖర్చులు ఆదా అయ్యాయి.

- మత్స్య మరియు పాడి పరిశ్రమల అభివృద్ధి. చెరువులలో ఏడాది పొడవునా నీరు నిల్వ ఉండటంతో చేపల పెంపకం ఊపందుకుని, మత్స్య ఉత్పత్తులు 36% నుండి 39% వరకు పెరిగాయి. పశువులకు తాగునీరు మరియు పశుగ్రాసం అందుబాటులోకి రావడంతో గ్రామీణ పాడిపరిశ్రమ మరియు కులవృత్తులకు జీవం పోసినట్లయింది.
- వరద నియంత్రణ మరియు వలసల నివారణ. చెరువు కట్టలను బలోపేతం చేయడం వల్ల భారీ వర్షాల సమయంలో చెరువులకు గండ్లు పడటం తగ్గి వరద నియంత్రణ సాధ్యమైంది. గ్రామాలలోనే వ్యవసాయ పనులు దొరకడంతో ఉపాధి కోసం జరిగే వలసలు తగ్గి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైంది.
- జాతీయ స్థాయి గుర్తింపు. ప్రజల భాగస్వామ్యంతో చెరువులను పునరుద్ధరించిన ఈ నమూనా దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెరువులు ఎక్కడికి ఎక్కడెక్కడ మళ్ళీ పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. చెరువుల పూడికలు తీయక భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. ఒకప్పుడు చెరువుల పూడిక తీసిన మట్టిని రైతుల పంట పొలాల్లోకి తరలించేవారు.

ఆ సారావంతమైన మట్టి ద్వారా పంటలు బాగా పండేవి. ఇప్పుడు ఆ పూడిక తీయక రైతుల పొలాల్లో సారవంతమైన మట్టి లేక రసాయనిక ఎరువులను వాడుతూ పంటలు దిగుబడి తగ్గిపోయింది.

గ్రామాల్లో పనులు లేక మళ్ళీ వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుంది. ముందస్తు జాగ్రత్తలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోకపోవడం వల్ల చెరువులలో నీళ్లు లేక చేప పిల్లలు వదలక మత్స్యకారుల జీవన ఉపాధి కరువై తీవ్ర ఇబ్బందులు అవుతున్నారు.

– ప్రభుత్వ మెడికల్ కళాశాలలు

మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పాలనలో "జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కాలేజీ" అనే లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా వైద్య కళాశాలలను విస్తరించడం వల్ల రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్య రంగాలలో గణనీయమైన మార్పులు వచ్చాయి. 2014లో రాష్ట్ర ఏర్పాటు నాటికి కేవలం 5 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉండగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఈ సంఖ్య దశలవారీగా పెరిగి, తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల విస్తరణ దేశంలోనే అత్యధిక తలసరి మెడికల్ కాలేజీలు ఉన్న రాష్ట్రంగా తెలంగాణను నిలిపిందని అధికారిక గణాంకాలు మరియు నివేదికలు పేర్కొంటున్నాయి.

ప్రధాన ప్రయోజనాలు మరియు సానుకూల ప్రభావాలు

- వైద్య విద్య సీట్ల భారీ పెరుగుదల. 2014లో ప్రభుత్వ కళాశాలల్లో కేవలం 850 ఎంబీబీఎస్ (వీదీదీూ) సీట్లు మాత్రమే ఉండగా, కొత్త కళాశాలల ఏర్పాటుతో ఆ సంఖ్య 4,000కు పైగా పెరిగింది.

ప్రైవేటు కళాశాలలతో కలిపి రాష్ట్రంలో మొత్తం ఎంబీబీఎస్ సీట్లు 2,850 నుండి 8,500 పైచిలుకు చేరాయి. దీనివల్ల తెలంగాణ విద్యార్థులకు సొంత రాష్ట్రంలోనే డాక్టర్ చదివే అవకాశాలు మెరుగుపడ్డాయి.

- పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులోకి వైద్య విద్య. గతంలో సీట్లు తక్కువగా ఉండటం వల్ల విద్యార్థులు భారీ డొనేషన్లు చెల్లించి ఇతర రాష్ట్రాలకు లేదా రష్యా, చైనా, ఫిలిప్పీన్స్ వంటి విదేశాలకు వెళ్లాల్సి వచ్చేది. ప్రభుత్వ కళాశాలలు పెరగడంతో తక్కువ ఫీజులతో సామాన్య కుటుంబాల పిల్లలు కూడా డాక్టర్లు అయ్యే అవకాశం లభించిందని అప్పటి ప్రభుత్వం పేర్కొంది.
- జిల్లా ఆసుపత్రుల స్థాయి పెంపు. ప్రతి మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఒక బోధనాసుపత్రి (Teaching Hospital) ఉండటం వల్ల ఆయా జిల్లాల ప్రధాన ఆసుపత్రులు ఆధునికీకరించబడ్డాయి. దీనివల్ల సాధారణ చికిత్సలతో పాటు స్పెషాలిటీ వైద్య సేవలు, పడకల సామర్థ్యం జిల్లా కేంద్రాల్లోనే అందుబాటులోకి వచ్చాయి.
- గ్రామీణ ప్రాంతాలకు వైద్యుల లభ్యత. కొత్త కళాశాలల ఏర్పాటుతో ప్రతి జిల్లా ఆసుపత్రిలో సుమారు 150 మంది వరకు ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు మరియు జూనియర్ డాక్టర్లు అందుబాటులోకి వచ్చారు.

అత్యవసర ప్రసవాలు, ప్రమాదాలు, ఇతర క్లిష్టమైన వ్యాధుల చికిత్స కోసం హైదరాబాద్ లేదా వరంగల్ వంటి నగరాలకు వెళ్లే అవసరం తగ్గింది.

- స్థానిక ఉపాధి మరియు ఆర్థిక అభివృద్ధి. మెడికల్ కాలేజీల ఏర్పాటుతో నర్సింగ్, పారామెడికల్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సహాయక సిబ్బందికి స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగాయి. ఆయా జిల్లా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, అనుబంధ రంగాల అభివృద్ధికి ఇది దోహదపడింది.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ వైద్య కాళాశాలల పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది.

ప్రధాన ఇబ్బందులు మరియు మౌలిక వసతుల కొరత

- శాశ్వత భవనాలు లేకపోవడం. రాష్ట్రంలోని 33 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో దాదాపు 10కి పైగా కొత్త కాలేజీలకు ఇంకా శాశ్వత క్యాంపస్‌లు సిద్ధం కాలేదు. వికారాబాద్, సిరిసిల్ల, ఆసిఫాబాద్, ములుగు, కామారెడ్డి, మెదక్, నారాయణపేట, కుత్బుల్లాపూర్ వంటి చోట్ల తాత్కాలిక భవనాలు, అపార్ట్‌మెంట్లు లేదా మార్కెట్ యార్డులలో తరగతులు నిర్వహిస్తున్నారు.
- హాస్టళ్లు మరియు ప్రాథమిక వసతులు. హాస్టల్ భవనాలు లేకపోవడంతో విద్యార్థులు ఇరుకైన గదుల్లో సర్దుకోవాల్సి వస్తోంది. ఉదాహరణకు, ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం, వికారాబాద్ మెడికల్ కాలేజీలో 16 నుండి 17 మంది విద్యార్థినులు ఒకే పెద్ద గదిలో ఉంటుండగా, కొందరు కారిడార్లలో ఉండి చదువుకుంటున్నారు. నారాయణపేటలోనూ ఒకే గదిలో 10 మందికి పైగా విద్యార్థులు ఉండాల్సి వస్తోంది. తాగునీరు, నాణ్యమైన ఆహారం, వాష్‌రూమ్‌ల కొరత వేధిస్తోంది.
- రవాణా సమస్యలు. చాలా చోట్ల కాలేజీలకు, అనుబంధ బోధనాసుపత్రులకు మధ్య దూరం ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు ప్రతిరోజూ కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించాల్సి వస్తోంది. సరైన బస్సు సౌకర్యం లేక క్లినికల్ ట్రైనింగ్‌కు ఇబ్బంది కలుగుతోందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

– కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం తెలంగాణ అభివృద్ధికి నాంది

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం (ఖూ×ూ) ద్వారా తెలంగాణలో సాగునీరు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు భారీ స్థాయిలో మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. అదే సమయంలో ప్రాజెక్టు నిర్మాణ వ్యయం, బ్యారేజీల సాంకేతిక లోపాలపై భిన్న వాదనలు మరియు చర్చలు కూడా కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు కలిగిన ప్రధాన ప్రయోజనాలు మరియు ఎదురవుతున్న సవాళ్ల వివరాలు కింది విధంగా ఉన్నాయి.

ప్రధాన అభివృద్ధి మరియు ప్రయోజనాలు

- సాగునీటి విస్తీర్ణం పెరుగుదల. రాష్ట్రంలోని కరువు పీడిత ప్రాంతాల్లోని సుమారు 18.25 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించేలా ఖుశ్రీవంప్త్రఖుతీఖుఎ ౫ఱఅట్ ×తీతీఱస్త్రఅశీఱ ౧ాతీశీయవష్ రూపొందించారు. అదనంగా పాత ప్రాజెక్టుల కింద ఉన్న మరో 18.82 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడానికి ఇది ఉపయోగపడుతుంది.
- తాగునీటి భద్రత. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల తాగునీటి అవసరాల కోసం 30 టీఎంసీల నీటిని కేటాయించారు. అలాగే ప్రాజెక్టు మార్గమధ్యంలోని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించడానికి మరో 10 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నారు.
- పారిశ్రామిక అభివృద్ధి. రాష్ట్రంలో పరిశ్రమల అవసరాల కోసం 16 టీఎంసీల నీటిని ప్రత్యేకంగా కేటాయించారు. నిరంతర నీటి లభ్యత ఉండటం వల్ల కొత్త పరిశ్రమల ఏర్పాటుకు, ఉపాధి అవకాశాలకు ఊతం లభించింది.
- భూగర్భ జలాల పెరుగుదల. కాలువలు, చెరువులు, కొత్త రిజర్వాయర్లలో నీటిని నిల్వ చేయడం వల్ల పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయి. దీనివల్ల బోరుబావులపై ఆధారపడే రైతులకు విద్యుత్ మరియు సాగు ఖర్చులు తగ్గాయి.
- మత్స్య సంపద మరియు పర్యాటకం. సుమారు 140 టీఎంసీలకు పైగా నీటి నిల్వ సామర్థ్యంతో 20 రిజర్వాయర్లను నిర్మించడం వల్ల మత్స్య పరిశ్రమ అభివృద్ధి చెందింది. కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ వంటి జలాశయాలు పర్యాటక కేంద్రాలుగా మారాయి.
- ఇంజనీరింగ్ మౌలిక సదుపాయాలు. సముద్ర మట్టానికి 100 మీటర్ల దిగువన ప్రవహించే గోదావరి నీటిని 618 మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం కోసం ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ-స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థను నిర్మించారు. ఇందులో భాగంగా 1,531 కిలోమీటర్ల కాలువలు, 203 కిలోమీటర్ల సొరంగాలు నిర్మితమయ్యాయి.
- ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును పెంచుకోకపోవడం వలన తెలంగాణ రాష్ట్రంలో పంట నష్టం మరియు కరువు పరిస్థితులు.

వర్షాకాలంలో కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద సుమారు 20,000 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నప్పటికీ, 80 నుండి 120 రోజుల పాటు నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రతిపక్షాలు పలు ప్రజా సంఘాల నాయకులు ప్రజలు ఆగ్రామ్ వ్యక్తం చేస్తున్నారు.

దీనివల్ల సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని కవిత వంటి నేతలు విమర్శించారు.

– మరమ్మతుల్లో జాప్యం...

మేడిగడ్డ బ్యారేజీలో ఏర్పడిన స్వల్ప నష్టాలను వెంటనే సరిదిద్దడంలో ప్రభుత్వం దాదాపు మూడేళ్ల పాటు జాప్యం చేసిందని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి రావుల శ్రీధర్ విమర్శించారు. కేంద్రం పునరుద్ధరణ నిధుల కింద రూ. 100 కోట్లు కేటాయించినా ఖర్చు చేయకపోవడం వల్ల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదని ఎంపీ కె.ఆర్. సురేష్ రెడ్డి రాజ్యసభలో ఆరోపించారు.


- గోదావరి జలాల వృథా. తెలంగాణ రైతులు సాగునీటి కోసం ఇబ్బంది పడుతుంటే, ప్రాజెక్టు పంపులను నిలిపివేయడం వల్ల విలువైన గోదావరి జలాలు వృథాగా దిగువకు (ఆంధ్రప్రదేశ్ వైపు) వెళ్లిపోతున్నాయని హరీష్ రావు ఆరోపించారు.
- తాగునీటిపై ప్రభావం. రిజర్వాయర్లలో నీటి నిల్వ తగ్గడం వల్ల సాగునీటిని నిలిపివేసి, కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే నీటిని పరిమితం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి.

ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి సంక్షేమ పథకాలు అన్ని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి సంక్షేమ పథకాలన్నీ తుంగలో తొక్కినట్టుగా కనుమరుగైపోయాయి.

ఎట్లుండే తెలంగాణ ఇప్పుడు ఎట్లా అయింది తెలంగాణ. మున్ముందు ఎట్లవుతుంది తెలంగాణ ఊహించుకుంటూనే భయం అవుతుంది.

ఇప్పటికైనా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఈ కరువు పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి దేంగా రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ముఖ్యంగా మున్ముందు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రజలు అందరూ సురక్షితంగా ఉండే విధంగా ఆర్థికంగా ఎదిగే విధంగా రాష్ట్రంలో మౌలిక వసతులు అన్ని ఆర్థిక వనరులన్నీ రాష్ట్ర ప్రయోజనాలను అన్నిటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు మంత్రులందరూ సమన్వయంతో ముందుకు మంచి కార్యచరణతో అనేక మంచి సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలకు అందిస్తూ ఎల్ నినో నుండి రాష్ట్ర ప్రజలందరినీ కాపాడేందుకు రాష్ట్రంలో నీటి కొరత లేకుండా రాష్ట్ర ప్రజలందరూ ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వ యంత్రాంగం కదిలి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దేంగా పనిచేయాలని ప్రతిపక్షాలు నాయకులు తెలంగాణ యువకులు విద్యార్థులు ప్రతి ఒక్కరు కోరుతున్నారు.














సమస్త ప్రక్షాళనం కథనానికి స్పందన







పేర్లతో చేస్తున్న వెంచర్లపై సరైన దర్యాప్తు చేసి విచారణ చేయాలని అధికారులను కోరుతున్నాను.
నీరడి ఆంజనేయులు
మల్కాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు
9440007074

సమస్త ప్రక్షాళనం-కొండాపూర్ అనుమతులు లేకుండా ఆగని వెంచర్ల దందా అనే కథనం పేరిట గురువారం సమస్త ప్రక్షాళనం తెలుగు దినపత్రికలో గురువారం కథనం ప్రచురితమైంది. వార్త కథనం ప్రస్తుతమైన మరునాడు అనగా శుక్రవారం మల్కాపూర్ శివారులో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ప్రహరీ గోడలపై పంచాయతీ అధికారులు కొరడా ఝళిపించారు. హెచ్ఎండీఏ తుది అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో అధికారులు రంగంలోకి దిగి అక్రమ కట్టడాలను కూల్చివేశారు. యొక్క అనుమతులు లేని వెంచర్లపై ఎన్నోసార్లు ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన పత్రికలో వరుస కథనాలు వచ్చిన అయినా అధికారులు చర్యలు చేపట్టలేరు. కొందరి ప్రజాప్రతినిధుల అండదండలతో యొక్క వెంచర్లు పాటల విక్రయాలు యాదిచ్చగా వెంచర్ నిర్మాణాలు చేపట్టగా గురువారం సమస్య ప్రక్షాళన పత్రికలో దీనిపైన వార్త ప్రచురితమవడంతో రంగంలోకి దిగిన అధికారులు ప్రహరీ గోడ నిర్మాణాలను కూల్చివేశారు. ఇకపైన ఎలాంటి అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తప్పవని జిపిఓ యాదగిరి , పంచాయతీ కార్యదర్శి బలరాం ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఎక్కడ ఎలాంటి అన్యాయాలు జరిగినా అక్రమాలు జరిగిన కొండాపూర్ మండలంలో ఉన్న పత్రిక విలేకరులు అక్రమాలపై తమ వంతు పాత్ర వారు పోషిస్తున్నారని. వారి బాధ్యత వారి పాత్ర చాలా కీలకమని పలువురు ప్రశంసిస్తున్నారు.

కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో 8 సంవత్సరం నుండి డిటిసిపి హెచ్ఎండి అంటూ పుట్టగొడుగుల వెంచర్లు మరియు ప్లాట్లు నిర్మాణాలు చేపడుతున్నారు. వాటికి సంబంధించి సరైన ఒక్క ఆధారాలు ఉన్నా ఉంటే అవి ఎక్కడ ఉన్నాయి. నేను ఆర్టిఏ(ూూూ)ఇన్ఫర్మేషన్ పలుమార్లు దరఖాస్తు పెట్టిన ఇప్పటివరకు నాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదు. దీనిపై నేను తీవ్రంగా ఖండిస్తున్నా ఇలాంటి డిటిసిపి మరియు హెచ్ఎండిఏ

పటాన్చెరువు నుండి పిఎఫ్ కార్యాలయాన్ని ఖాజాగూడ కు తరలించాలనే ఆలోచన విరమించుకోవాలి

పిఎఫ్ కార్యాలయాన్ని తరలిస్తే పోరాటం తప్పదు

కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్



సమస్త ప్రక్షాళనం- సంగారెడ్డిపిఎఫ్ కార్యాలయాన్ని పటాన్చెరువు నుండి తరలించొద్దని, తరలిస్తే ప్రతిఘటన తప్పదని సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మానిక్ పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు..పటాన్చెరువు పారిశ్రామిక ప్రాంతం ఆసియా ఖండంలోనే అతిపెద్దది గా పేరుగాంచిందని అన్నారు. పటాన్చెరు పారిశ్రామిక ప్రాంతంలో పాశమైలారం రామచంద్రపురం జిన్నారం కాజిపల్లి బొల్లారం బొంతపల్లి గుమ్మడిదల గడ్డపోతారం సుల్తాన్పూర్ సంగారెడ్డి సదాశివపేట హత్నూర కొండాపూర్ జహీరాబాద్ ప్రాంతాల్లో వందలాది పరిశ్రమల్లో వేలాదిమంది కార్మికుల పని చేస్తున్నారని అన్నారు. పటాన్చెరువులో గల పిఎఫ్ కార్యాలయం ను ఖాజాగూడ కు తరలించాలనే ప్రభుత్వం ఆలోచిన ఈ ప్రాంత కార్మికులకు వ్యతిరేకమైనదని అన్నారు. పిఎఫ్ కార్యాలయం సొంత భవనం కోసం పటాన్ చెరువు ఇస్నాపూర్ కర్దానూరు పాశమైలారం ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలం కేటాయించి భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.. పిఎఫ్ కార్యాలయం పటాన్చెరువు నుండి కాజా గూడ తరలించాలని ఆలోచన వెంటనే విరమించుకోవాలని లేని పక్షంలో ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

బహుజనుల ఐక్యతే వర్ధిల్లాలి సమాజం సమస్యకై పని చేయాలి అందోల్ మాజీ ఎమ్మెల్యే కాంతి కిరణ్

అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ చేతుల మీదుగా భారత రాజ్యాంగం బహుజనుల ఐక్యతకే కరపత్రం విడుదల చేయడం జరిగింది

సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 14 డిసెంబర్ 2026 సంగారెడ్డి లోనీ అంబేద్కర్ భావన్లో భారత రాజ్యాగం బహుజనుల ఐక్యత కై నిర్వహించే సభకు సంబశీదించిన కరపత్రం అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ గారి చేతుల మీదుగా తన సొంత గ్రామం పోతుల బొగుడలో నివాసం లో విడుదల చేయడం జరిగింది ఇటీ కార్యక్రమని ఉదేశించి మాట్లాడారు జిల్లా వ్యాప్తంగా ఉన్న మేధావులు రచయితలు, కవులు అంబేద్కర్ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో నిర్వకులు బహుజన సాహిత్య అకాడమి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ్రాట్ గోవర్ధన్ బహుజన చైతన్య సమితి



వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఎర్రారం దేవదాస్ గారు ఇమ్మయ్య ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ నెంబర్ సంగారెడ్డి ఉమరియు నక్క సూర్య కుమార్ అడ్వకేట్ కాశపాక నవీన్ తదితరులు పాల్గొన్నారు

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై. నరోత్తం



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఎస్ రాజు 13 నవంబర్2026 జహీరాబాద్ పట్టణంలోని మిలన్ ప్యాలెస్ లో జరిగిన జహీరాబాద్ మండలం రాయిపల్లి.డి.గ్రామం మాజీ.గ్రాజ యం.ఏసురత్నం కుమార్తె వివాహా వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై. నరోత్తం గారు పాల్గొని నూతన వదు వరులను ఆశిరించి,శుభాకాంక్షలు తెలియజేసారు,ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ లు శంకర్,స్వామీదాస్,నాయ కులు శివకుమార్,చెంగల్ జైపాల్,యం.మల్లేశంవిజయ్, తదితరులు పాల్గొన్నారు

ZPHS - తొగర్ పల్లి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ (FOOD FESTIVAL)



సమస్త ప్రక్షాళనం- కొండాపూర్శుక్రవారం తొగరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ఫుడ్ ఫెస్టివల్" (FOOD FESTIVAL) నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల వంటకాలు తమ ఇంటిలో స్వయంగా తయారు చేసుకొని తీసుకువచ్చారు. విద్యార్థులు ఈ ఫుడ్ ఫెస్టివల్ లో శాఖాహార (VEGETARIAN), మాంసాహార (NON - VEGETARIAN) మరియు తీపి వంటకాలు (ూజుజుూ) లో అన్ని కలిపి దాదాపు 40 రకాల వివిధ రకాల వంటకాలు నోరూరించే విధంగా, అద్భుతంగా, మంచి రుచితో తయారుచేసి తీసుకువచ్చారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయబృందం మరియు బోధనేతర సిబ్బంది ఈ వివిధ రకాల వంటకాలను రుచి చూసి, ఆస్వాదించారు.అనంతరం అద్భుత్భుతంగా ఉన్న, మంచి రుచితో ఉన్న వంటకాలను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించడం జరిగింది.

చైన్ స్నాచర్ అరెస్ట్

ఒంటరిగా ఉన్న మహిళలే టార్గెట్ -- సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో నిందితుడి అరెస్ట్



సమస్త ప్రక్షాళనం-సదాశివపేట ---

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మహిళ మెడలోని బంగారు పుస్తెలతాడును అపహరించిన చైన్ స్నాచర్‌ను సదాశివపేట పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి బంగారు చైన్‌తో పాటు నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

వివరాల్లోకి వెళితే, తేదీ 09.11.2026న మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న జిరాక్స్ ఁ స్టేషనరీ షాపులో బాధితురాలు ఉండగా, నిందితుడు ద్విచక్ర వాహనంపై అక్కడికి వచ్చి వైట్ పేపర్లు కావాలని అడిగాడు. బాధితురాలు పేపర్లు తీసేందుకు కిందికి వంగిన సమయంలో అదును చూసి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు సదాశివపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

నిందితుడు గద్వాల జిల్లా, ఐజ మండలం, తుంకుంట గ్రామానికి చెందిన తంబలి కోటేశ్వర్ అలియాస్ కోటి (39)గా గుర్తించారు. గత ఏడాది కాలంగా తన భార్యాపిల్లలతో కలిసి ఝరాసంగం మండలం ఈదులపల్లి గ్రామంలోని ఫామ్‌హౌస్‌లో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. నిందితుడికి మద్యం, సిగరెట్లతో పాటు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు ఉండటంతో అప్పులపాలయ్యాడు. ఆ అప్పులు తీర్చేందుకు ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకొని వారి మెడలోని బంగారు ఆభరణాలను లాక్కొని పరారవుతున్నట్లు విచారణలో వెల్లడైంది.

సదాశివపేట పట్టణంతో పాటు జహీరాబాద్ పరిసర ప్రాంతాల్లో మరియు గతంలో శంషాబాద్ ఏరియాలో కూడా చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడినట్లు నిందితుడు అంగీకరించాడు. అతని వద్ద ఉన్న బంగారు చైన్‌ను, నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన సదాశివపేట ఁ× లక్ష్మా రెడ్డి, ఎజ రామకృష్ణ, ఁజ వెంకటేశం, అమానుల్లా, వీరేశం లను ఇన్‌స్పెక్టర్ డీ వెంకటేష్ ప్రత్యేకంగా అభినందించారు.
ప్రజలకు పోలీసుల సూచన: ఒంటరిగా ఉన్న మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

వికారాబాద్‌లో బీసీసీఐ అండర్-19 మహిళా క్రికెటర్ నందిని ఆత్మహత్య


--ప్రేమ వేధింపులే కారణమని తల్లిదండ్రుల ఆరోపణలు



సమస్త ప్రక్షాళనం- వికారాబాద్ వికారాబాద్ పట్టణంలోని మధు కాలనీలో యువ మహిళా క్రికెటర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఇటీవల బీసీసీఐ అండర్-19 క్రికెట్ పోటీల్లో పాల్గొన్న నందిని మృతి చెందడం క్రీడా వర్గాల్లో విషాదం నింపింది. నవంబర్ 12న సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో తన మేనమామ ఇంట్లో ఉరివేసుకున్న స్థితిలో ఆమె కనిపించింది. గమనించిన మేనమామ వెంటనే ఆమెను కిందకు దించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. తమ కుమార్తెను ఇద్దరు యువకులు ప్రేమ పేరుతో వేధిస్తున్నారని, కృష్ణ, అనిల్ అనే వ్యక్తులపై అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు మృతురాలి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని అందులోని చాటింగ్‌లు, కాల్ వివరాలు, ఇతర డిజిటల్ ఆధారాలను విశ్లేషిస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఫోరెన్సిక్ నివేదికలు, సేకరించిన ఆధారాల ఆధారంగా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ కే. రఘు కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని పోలీసులు సూచించారు. పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి వ్యక్తిగత సమస్యలు, స్నేహ సంబంధాలు, చదువు, మానసిక పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కల్పించాలని, ప్రేమ పేరుతో వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులు లేదా ఆన్‌లైన్ వేధింపులు ఎదురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. పిల్లల ప్రవర్తనలో ఆకస్మిక మార్పులు, ఒంటరిగా ఉండటం, నిరాశ, భయం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. పిల్లలు తమ సమస్యలను చెప్పినప్పుడు వారిని నిందించకుండా ప్రేమగా విని ధైర్యం చెప్పాలని, అవసరమైతే మానసిక నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు. ప్రేమ పేరుతో ఎదుటివారిపై బలవంతం చేయడం సరికాదని, వారి నిర్ణయాన్ని గౌరవించాలని యువతకు హితవు పలికారు. ఎలాంటి సమస్య ఎదురైనా ఆత్మహత్య పరిష్కారం కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితుల సహాయం తీసుకోవాలని సీఐ కే. రఘు కుమార్ విజ్ఞప్తి చేశారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు నిర్ధారణ కాని విషయాలను వాస్తవాలుగా ప్రచారం చేయవద్దని, అనుమానితులను నిందితులుగా పేర్కొనవద్దని మీడియా ప్రతినిధులకు సూచించారు

పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ గవర్నర్

బండారు దత్తాత్రేయ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే







సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ ఎస్ రాజు 14 నవంబర్ 2026సంగారెడ్డి జిల్లా నియోజకవర్గశీ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మాజీ గవర్నర్ గౌరవనీయులు శ్రీ బండారు దత్తాత్రేయ తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌరవనీయులు శ్రీ రాజేశ్వర్ రావు దేశ్ పాండే పాల్గొన్నారు
ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, నూతన దాంపత్య జీవితానికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. జీవితం సుఖసంతోషాలతోఆయురారోగ్యాలతోఅష్టైశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారుఅనంతరం వివాహ వేడుకలకు హాజరైన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వేడుకల్లో పాల్గొన్నారు

ఆధ్యాత్మిక కార్యక్రమాలు, శుభకార్యాల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు







సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఎస్ రాజు 14 నవంబర్ 2026పటాన్ చెరువు పట్టణంలోని జేపీ కాలనీ జీహెచ్ఎంసీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో ఫణీంద్రరెడ్డి గారి ఆధ్వర్యంలో, వెంకట్రావు గురుస్వామి గారి నేతృత్వంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు
అనంతరం అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ ఫంక్షన్ హాల్‌లో వీణ= యువసేన సభ్యుడు కిరణ్ కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ, ప్రజల సంతోషాల్లో పాలుపంచుకుంటూ అందరికీ అందుబాటులో ఉంటున్న మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు